తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
15 మార్చి 2026
పేజీలు : 12
Follow :





# కంకర పరిచారు..
# డాంబరు మరిచారు..

◆ భూత్పూర్ రాజకీయ కారణాల వల్ల గ్రామీణ రోడ్లు ఇలా
◆ ఇబ్బందికరంగా మారాయి

భూత్పూర్ మార్చి 14 (జనం సాక్షి) మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంలో రెండు గ్రామాల రోడ్లు. (1)కరివేన (2)మద్దిగట్ల పరిస్థితి అధ్వానంగా మారింది ఆరు నెలల క్రితం కంకర వేసి డాంబర్ వెయ్యకుండా వదిలేశారు. ప్రస్తుతం ఆ ఊరిలోకి వెళ్లే వాహనదారులకి నరకం కనిపించడం విశేషం సర్పంచ్ ఎలక్షన్ల ముందు హడావుడిగా కంకర పరిచారు ఎలక్షన్ తర్వాత ఫలితాలు ఆశించినంతగా రానందువలన రోడ్డు నిర్మాణం పని ఆపేశారని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

రోడ్డుపైన ద్విచక్ర వాహనాలతో ప్రయాణించాలి అంటే ఎప్పుడు కింద పడతామో తెలియని దుస్థితి ఏర్పడుతుందని ప్రతిరోజు ఎవరికో ఒకరికి కింద పడి గాయాలు అవుతున్నాయని.. తమ ఆస్పత్రికి వెళ్లాలంటే సరైన సమయానికి వెళ్లలేక పోతున్నామని ఊరిలో నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే విద్యార్థులకు స్కూలు/కాలేజీలకు వెళ్లడం కష్టమవుతోంది. చాలా ఇబ్బంది ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. ఇలాంటి రాజకీయ కారణాల వల్ల గ్రామీణ రోడ్లు ఇలా ఇబ్బందికరంగా ఉండటం తెలంగాణలో చాలా చోట్ల సాధారణం. ప్రస్తుత స్థితి . ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు తమ బాధని వ్యక్తం చేస్తున్నారు.



# గద్వాల ఎమ్మెల్యే కుమారుడి
# వివాహా వేడుకలకు హాజరైన సీఎం

గద్వాల నడిగడ్డ,మార్చి 14 (జనం సాక్షి) గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్యల వివాహ మహోత్సవం సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు గద్వాలలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే హెలిపాడ్ నుంచి కళ్యాణ వేదిక వద్దకు చేరుకునే మార్గంలో పటిష్ట పోలీసు బందోబస్తును నియమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హెలిక్యాప్టర్లో గద్వాలకు చేరుకున్నారు. కలెక్టరేట్ సమీపంలో ఉన్న హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఐజ రహదారిలో ఉన్న వివాహ వేదిక వద్దకు పటిష్ట పోలీస్ బందోబస్తు నడుమ ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ వేదిక వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పలువురు నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. ఇంటిలిజెన్సీ అధికారులు, పోలీస్ బందోబస్తుతో కళ్యాణ వేదిక పైకి చేరుకున్న ముఖ్యమంత్రి నూతన దంపతులకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రాకతో వివాహానికి వచ్చిన అశేష జనం సందడి చేయగా సీఎం రేవంత్ రెడ్డి వారికి అభివాదం చేస్తూ నమస్కరించారు. అనంతరం కళ్యాణ వేదిక పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ లో సీఎంతో మిగతా3లో

# కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## హాజరైన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి



చేర్యాల(జనంసాక్షి) మార్చి 14 : రంజాన్ మాసం సందర్భంగా చేర్యాల కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని షాదిఖానా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ముస్లిం సోదరులతో అలాయి బాలాయి తీసుకున్నారు. హిందూ ముస్లిం సోదరులు మత సామరస్యానికి ప్రతీకగా కలిసిమెలిసి ఉండాలన్నారు. ముందస్తుగా ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

## -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నడిగడ్డ,మార్చి 14 (జనం సాక్షి); పదో తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లోపలి పేజీల్లో..

# పదేళ్ల నిర్లక్ష్యం వీడింది.. విద్యుత్‌కు రికార్డు నిధులు

## జడ్చర్ల విద్యుత్ కోసం ఇప్పటి వరకూ రూ.231.50 కోట్లు

## జడ్చర్ల విద్యుత్ కష్టాలకు చెక్ : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల, మార్చి 14 (జనంసాక్షి): గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కంటే, తమ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జడ్చర్ల నియోజకవర్గ విద్యుత్ రంగం కోసం రికార్డు స్థాయిలో రూ. 231.50 కోట్లు ఖర్చు చేశామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఏళ్ల తరబడి వేధిస్తున్న విద్యుత్ అంతరాయాలు, లో-ఓల్టేజీ సమస్యలకు శాశ్వతంగా స్వస్తి పలికినట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి, గృహజ్యోతి పథకం అమలుకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 231.50 కోట్లను వెచ్చించిందని వెల్లడించారు. ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న జడ్చర్ల, తిమ్మాజీపేట 132 కేవీ డబుల్ సర్క్యూట్ లైన్ పనులను రూ. 19.20 కోట్లతో పూర్తి చేయించామని, దీనివల్ల నియోజకవర్గమంతటా లో-ఓల్టేజీ సమస్య తీరిపోతుందని స్పష్టం చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ద్వారా మీడియాకు మిగతా3లో

# 110 మంది జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగులు

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఉదారత

## దేవరకద్ర జర్నలిస్టులకు సొంత నిధులతో

## హెల్త్ కార్డులు,బీమా సౌకర్యం

భూత్పూర్ మార్చ్ -14 (జనం సాక్షి) దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలుస్తానని దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని సుమారు 110 మంది జర్నలిస్టుల కుటుంబాలకు 'ఆరోగ్య భరోసా' (హెల్త్ కార్డులు) కల్పించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కాటం నాగరాజు గౌడ్ నేతృత్వంలో సోమవారం ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల దయనీయ స్థితిని కాటం నాగరాజు గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. నూతన అక్రిడిటేషన్లు రాగానే అందరి జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో ప్రమాద బీమాతో పాటు, వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు తన సొంత నిధుల నుండి సహకరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల వినతికి తక్షణమే స్పందించి, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రతినిధులు, నియోజకవర్గ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

– గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి

కొల్చారం, మార్చి 14, (జనం సాక్షి): కొల్చారం మండలంలోనిచిన్న ఘనపూర్ గ్రామ అభివృద్ధి కోసం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజ రెడ్డిని తన నివాసంలో కలిసి పలు అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనుల కొరకు మురికి కాలువలు, సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు అభివృద్ధి పనులను అడగడం జరిగిందన్నారు. ఆవుల రాజు రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ అంకమ్మ నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుబోయిన అశోక్ , మాజీ సర్పంచ్ వడ్ల లక్ష్మీపతి ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంద నాగయ్య, నాయకోటి రమేష్ ,దార ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పది పరీక్షలు

శివ్వంపేట మార్చి 14 జనంసాక్షి : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. శివంపేట మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి, పరీక్షలు సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. దొంతి, శివంపేట, గోమారం సెంటర్లో వసతులు కల్పించి, విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయుటకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులల్లో బాలురు 298, బాలికలు 269 మొత్తం 567 మంది ఉండగా శివ్వంపేట కేంద్రం నుంచి పదవ తరగతి తెలుగు పరీక్షకు 273 మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థికి మానసిక మినయింపు ఇవ్వగా, మరొక విద్యార్థి పరీక్షకు ఆప్సేంట్ కావడంతో ఇక్కడ 271 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. దొంతి పరీక్ష కేంద్రం నుంచి 152 మంది విద్యార్థులకు గాను 152 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరయ్యారు. గోమారం పరీక్ష కేంద్రం నుంచి 141 విద్యార్థులకు గాను 141 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరయ్యారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

మల్దకల్ మార్చి 14 (జనంసాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్ష మొదటి రోజు శనివారం ప్రశాంతంగా జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ మల్దకల్ పరీక్ష కేంద్రంలో 2000 మంది విద్యార్థులు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రంలోని 165 మంది విద్యార్థులు,ప్రాథమిక పాఠశాల పరీక్ష కేంద్రంలో 133 మంది విద్యార్థులు పరీక్షలు హాజరైనట్లుఎంఈఓ సురేష్ తెలిపారు.ఎలాంటి అవాంఛను సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పది విద్యార్థులకు సర్పంచ్ శుభాకాంక్షలు

మాగనూరు (జనం సాక్షి):- 10 వ, తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన వడ్వాట్ గ్రామ సర్పంచ్ జి రవీందర్ శనివారం రోజు నుండి జరగబోయే 10 వ, తరగతి పరీక్షలు రాస్తున్న మాగనూరు మండల అన్ని గ్రామాలకు సంబంధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపిన, వడ్వాట్ గ్రామ సర్పంచ్ జి రవీందర్ గారు, ఉప సర్పంచ్ ఎస్ కళ్యాణి గారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు భయం వద్దు, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి, క్రమశిక్షణతో చదివి పట్టుదలతో రాణించి మీ లక్ష్యాలను చేరుకోవాలి, పరీక్షల్లో మంచి మార్కులతో విజయసాధించి మీ తల్లిదండ్రులకు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూన్న0, మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభించాలని మీరు అద్భుతమైన మార్కులతో విజయం సాధించాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నాం, పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోగలరు,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ తెలిపారు.



# పదో తరగతి పరీక్షలు రాయకుండా వెళ్లిపోయిన విద్యార్థి

– పరీక్షలు రాసేందుకు ఆసక్తి లేకపోవడంతో హైదరాబాద్ కు పయనం

రేవల్లి, మార్చి 15 (జనంసాక్షి) గోపాల్ పేట మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన భూత భరత్ అనే విద్యార్థి గోపాల్ పేట మండల కేంద్రం లోని ఎస్సీ బాలుర హాస్టల్లో పదో తరగతి చదువుతున్నాడు. శనివారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు రాసేందుకు ఆసక్తి లేకపోవడంతో పరీక్ష కేంద్రానికి వెళ్లకుండా హైదరాబాద్ కి వెళ్ళాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జగన్మోహన్, ఉపాధ్యాయుడు ధర్మరాజు కలిసి విద్యార్థి భరత్ ఇంటికెళ్లి వివరాలు సేకరించారు. మొదటిరోజు విద్యార్థి పరీక్ష రాయకపోవడంతో మిగతా పరీక్షలు రాసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈనెల 18వ తారీకు నుంచి జరిగే పరీక్షలన్నింటిని రాయించేందుకు అధికారులు ప్రయత్నిస్తామని అన్నారు.



## నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

అయిజ జనం సాక్షి: అయిజ మున్సిపాలిటీలో 09 వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు శ్యామల పరమేశ్, నూతన ఇందిరమ్మ గృహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ సంతోషించదగ్గ విషయమని, మాస్టర్ షేక్షావలి ఆచారి అన్నారు. 3,7,10, 19, 20వ వార్డు కౌన్సిలర్లు సంతోషమ్మ మైనర్ బాబు,ఏ.రాధ చిన్ని క్రిష్ణ,ఫర్విన్ మహబూబ్ బాష, శైలజ, చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పవిత్ర ప్రవీణ్,రఘు గౌడ్, సునీత బసవరాజ్,మేస్త్రీ శ్రీను,మాల గాయత్రి,శైలజ డాన్ ఈరన్న, మీసేవ హనుమన్న, మాల మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ , తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల ఎమ్మెల్యే కుమారుడి వివాహా వేడుకల్లో హాజరైన సీఎం

పాటు పలువురు ప్రజాప్రతినిధులు పెళ్లి విందు ఆరగించారు. భోజనం అనంతరం తిరిగి హెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు మల్లు రవి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజా ప్రతినిధులు, జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహన్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పదేళ్ల నిర్లక్ష్యం వీడింది.. విద్యుత్‌కు రికార్డు నిధులు

విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించిన వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసిందని, దీంతో 21 కి.మీ. మేర కొత్త లైన్ అందుబాటులోకి వచ్చిందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా రూ. 38.88 కోట్లతో 1,296 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను, రూ. 32.21 కోట్లతో వేల సంఖ్యలో కొత్త కనెక్షన్లను మంజూరు చేసినట్లు వివరించారు. అలాగే 21 కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, నవాబుపేటలో రూ. 42 కోట్లతో భారీ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నామని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 40 వేలకు పైగా కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుతోందని, గత పదేళ్ల పాలన కంటే తమ హయాంలోనే రికార్డు స్థాయిలో నిధులు వెచ్చించామని పేర్కొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్

వెల్దండ మార్చి 14 (జనంసాక్షి) : వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో నీటి సమస్యలకు సర్పంచ్ వడ్త్యావత్ ధన్ సింగ్ నాయక్ గ్రామంలోని 5వ వార్డులో నీటి కొరత ఏర్పడింది. దీంతో ఆ వార్డు సభ్యులు మద్రాస్ శివా యాదవ్ సర్పంచ్ దృష్టికి తీసుకు పోయారు. వెంటనే స్పందించిన ఆయన నిరుపయోగంగా ఉన్న బోరు బావిలో నూతన జెట్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. అత్యవసర సమస్యపై తక్షణ చర్యలు తీసుకున్న సర్పంచ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సహదేవ్ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత

**బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు - కానుగుల జోగయ్య**

వెల్దండ మార్చి 14 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రానికి చెందిన బిట్టి యాదయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఇటీవల ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారిలు ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా యాదయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం హాస్పిటల్ ఖర్చులకు సాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అలాగే అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు నెంబర్ సిరిసనగండ్ల శేఖర్,మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపిటిసి చలిచీమల నిరంజన్, మాజీ ఎంపిటిసి లింగం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్,మట్ట శ్రీను,గొడుగు శివ,గణేష్, సైదులు,భాస్కర్,శ్రీకాంత్,వారణాసి శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికానుకగా 10 వేల ఆరిక సాయం అందజేత

**రాచూర్ గ్రామ సర్పంచ్ - గున్నేళ్ల శ్రీనివాస్**



వెల్దండ మార్చి 14 (జనంసాక్షి) : వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు శనివారం నూతన వధూవరులు సంధ్య శ్రీశైలం దంపతులకు పెళ్లికానుకగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గూళ్ల జంగయ్య,రాస్కె జంగయ్య, చెట్ల శ్రీశైలం,సే క.రామకృష్ణ,గంగాధరి రమేష్,మదర్ మల్లయ్య,సురేష్ రెడ్డి, పాండు మల్లయ్య, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 18న కల్వకుర్తి పశువుల సంత,తైబజార్ వేలం

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్**



కల్వకుర్తిరూరల్,మార్చి 14,(జనంసాక్షి):
ఈనెల 18న కల్వకుర్తి పశువుల సంత వేలం వేనున్నట్లు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్ తెలిపారు. థై బజార్,వదశాల పాటు కల్వకుర్తి కల్వకుర్తిపట్టణంలోని చికెన్,మటన్, చేపల వ్యర్థాల వేలంపాట నిర్వహిస్తామని పేర్కొన్నారు.వేలం పాటలో పాల్గొనేవారు డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలనిసూచించారు.పశువుల సంతకు పది లక్షలు,థైబజార్ కు రెండు లక్షలు,వదశాలకు 20,000,చికెన్/మటన్/చేపల వ్యర్థాల సేకరణ కు రూ. 2.00 లక్షలు డిపాజిట్ చెల్లించాలని కోరారు. పై విధముగా వేలంలో పాల్గొనే వారు తేదీ 17.03.2026,17 మంగళవారం రోజు సాయంత్రం 05.00 గంటల లోపు పురపాలక సంఘం కార్యాలయంలో చెల్లించాలి.ఇతర నియమ నిబంధనల తెలుసుకునేందుకు కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు.

# అమ్మపల్లి శీనన్నకు జనం కన్నీటి వీడ్కోలు

**అంతిమయాత్రలో అశేషజనవాహిని**
**భావోద్వేగం**
**పాడేమోసి కడసారి వీడ్కోలు**
**పలికిన మాజీ మంత్రి**
**సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి బ్యూరో మార్చ్ 14 జనం సాక్షి
అమ్మపల్లి.శ్రీనివాస్ రెడ్డి మృతితో అభిమానులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు దుఃఖ సాగరములో మునిగిపోయారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు తపన పడిన, తమ అభిమాన నాయకుణ్ణికి కడసారి వీడ్కోలు పలకడానికి, అశేషంగా తరలివచ్చిన వారితో అమ్మపల్లి జనసంద్రం అయ్యింది. భావోద్వేగానికి గురైన మాజీ మంత్రి,పార్థీవ దేహానికి నివాళులు అర్పిస్తూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కన్నీటిపర్యంతమై తీవ్ర భావోద్వేగానికి గురైనారు.శ్రీనివాస్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి, పాడే మోసి కడసారి వీడ్కోలు పలికారు.శ్రీనివాస్ రెడ్డి మృతి వ్యక్తిగతంగా, తనకు,ప్రజలకు,పార్టీకి తీరని లోటని, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే అల.వెంకటేశ్వర రెడ్డి,గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,జగదీశ్వర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి,రఘుపతి రెడ్డి,రాజమహేంద్ర రెడ్డి,వేణు యాదవ్,బాలేశ్వర్ రెడ్డి,కుమార్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,సేనాపతి,పురుషోత్తం రెడ్డి,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

# నీటి సమస్యలపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి

**చెర్కూర్ గ్రామ సర్పంచ్ - బచ్చలకూర శ్రీనివాస్**



వెల్దండ మార్చి 14 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని చెరుకూరు గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి సమస్యలు పరిష్కరించేందుకు గత కొన్ని రోజులుగా నిరుపయోగంగా ఉన్న సాయిరాం బోరు బావిలో శనివారం నూతన బోరు మోటార్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గత కొన్ని రోజులుగా బోరు బావి చెడిపోవడంతో కాలనీవాసులు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారి సమస్య పరిష్కారం కోసమే నూతన బోరు మోటార్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్, వార్డు సభ్యులు లాలయ్య, పంచాయతీ కార్యదర్శి హరిణి, గ్రామస్తులు మల్లయ్య, సందీప్, చెన్నయ్య, వెంకటయ్య, సాయి, మహేష్, శ్రీను పాల్గొన్నారు.

# ధాన్యం దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు

**నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి**

**సీఎం ఆర్ ప్యాడి పెండింగ్ కేసులపై జిల్లా ఎస్పీ సునిత రెడ్డి సమీక్ష**



వనపర్తి బ్యూరో మార్చ్ 14 జనం సాక్షి
రైతులు కష్టపడి పండించిన ధాన్యం, ప్రభుత్వం రైసు మిల్లులకు అప్పగించిన తరువాత, దానిపై ఏ విధమైన అక్రమాలు, నిర్లక్ష్యం లేదా దుర్వినియోగం జరిగిన, తీవ్రంగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, అన్నారు.శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని, సమావేశ భవనంలో వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, జిల్లా పరిధిలోని కష్టం మిల్లింగ్ రైస్ పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ కేసులను వేగవంతంగా విచారించి, త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానాలను ఉల్లం ఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లులపై కఠిన చట్టప రమైన చర్యలు తీసుకోవాలని, సంబందిత పోలీసు అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారిచేశారు. ఈ సమీక్ష సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డిఎస్పీ, బాలాజీ, వనపర్తి సీఐ, రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, జిల్లాలోని ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# బొడ్రాయి పండుగ నిర్వహించొద్దని కార్యదర్శికి వినతి

వెల్దండ మార్చి 13 (జనంసాక్షి) :
వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మే 3,4,5,6 తేదీలలో నిర్వహించు బొడ్రాయి పండుగను ఆచారాలకు విరుద్ధంగా ఏకపక్షంగా తలపెట్టిన బొడ్రాయి పండుగను నిర్వహించోదని మాదిగ మేతర్లు, యువకులు పంచాయతీ కార్యదర్శి సైదమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ మేతర్లు మాట్లాడుతూ.. మాదిగ కులదేవతైన పోషమ్మ దేవాలయం పూర్తయిన తర్వాత బొడ్రాయి పండుగను నిర్వహించాలని కోరినప్పటికీ.. మాదిగ కులాన్ని అవమానపరిచే రీతిలో గ్రామంలో కొంతమంది అగ్రకుల రెడ్డి,బీసీ నాయకులు ప్రేరేపించి ఈ బొడ్రాయి పండు గను నిర్వహించి దళిత వర్గాల ప్రజలను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని మాదిగ మేతర్లు ఆరోపించారు. కనుక ఈ బొడ్రాయి పండుగను వాయిదా వేసి మాదిగల పోచమ్మ దేవాలయ నిర్మాణం పూర్తి అయిన తర్వాత నిర్వహించాలని డిమాండ్ వ్యక్తం చేశారు. లేనిపక్షంలో బొడ్రాయి పండుగను మాదిగలంతా మూకుమ్మడిగా బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం నాయకులు, మేతర్లు పోలె రాజు, కాటిక రమేష్, తక్కల్లపల్లి జగన్, కాటిక సహదేవ, పోలే రాజేష్, తక్కల్లపల్లి మహేష్, పోలే సురేష్, కాటిక సురేష్, పోలే అయోధ్య, కొప్పు వెంకటేష్, కాటిక జంగయ్య, ఊర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీల్లో.. "ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్"

## ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక

## ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

## జిల్లాలో మూడు కేజీబీవీల ఎంపిక






నాగర్ కర్నూల్, మార్చి 14 (జనంసాక్షి): ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించే అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) "ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్" కార్యక్రమాన్ని అమలు చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 20 కేజీబీవీలు ఉన్నాయి. ఈ విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన జరుగుతోంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, వంటి కోర్సులు అందుబాటులో ఉండగా, సుమారు 6262 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులే. కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో లభించే స్థాయి బోధనను ఈ విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతోంది. ఈ నేపథ్యంలో బిజినపల్లి కేజీబీవీలో సిఎల్ఏటి, వెల్దండ కేజీబీవీలో నీట్, నాగర్ కర్నూల్ కేజీబీవీలో ఐఐటి/జేఈఈ శిక్షణ కోర్సులతో నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు కేజీబీవీలను ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక చేశారు.

ఈ కేంద్రాల్లో విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుతో పాటు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు సంబంధించి నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. జేఈఈ, నీట్, ఎప్సెట్, లాసెట్, అగ్రికల్చర్, సీఏ వంటి కోర్సులకు సంబంధించి విద్యార్థులను సిద్ధం చేయనున్నారు. ఎంపికైన కేజీబీవీల్లో ప్రత్యేకంగా కోర్సుల వారీగా శిక్షణ అందించనున్నారు. ఒక కేజీబీవీలో ఐఐటీ, జేఈఈ పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇవ్వగా, మరో కేజీబీవీలో నీట్, ఎప్సెట్, అగ్రికల్చర్ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఉంటుంది. మరో కేజీబీవీలో కామన్ లా ఎంట్రెన్స్ టెస్ట్ (లాసెట్)కు సంబంధించి శిక్షణ అందించనున్నారు. దీనివల్ల విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కోర్సుల్లో ముందుకు వెళ్లేందుకు మరింతగా మార్గం సుగమం అవుతుంది. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయ సదుపాయం, స్టడీ మెటీరియల్, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, ఎస్సీసీ, ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి, ఆయా విషయాల్లో అనుభవం ఉన్న విషయ పరిజ్ఞానం ఉన్న నిపుణులను నియమించి బోధన అందించనుంది. విద్యార్థులు పూర్తి స్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రత్యేక అకడమిక్ ప్రణాళికను అమలు చేయనున్నారు.

ఈ కార్యక్రమం కింద ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. పదో తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణ మార్చి 16 నుండి ప్రారంభమై ఏప్రిల్ 15 వరకు కొనసాగుతుంది. అనంతరం మే 5న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. రాత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి ఆయా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాల్లో ప్రవేశం కల్పించనున్నారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను సమగ్రంగా అందించనున్నారు. విద్యార్థులు మహబూబ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లకుండా నాగర్ కర్నూల్ జిల్లాలోనే నాణ్యమైన కోచింగ్ పొందే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో మంచి స్థాయికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

### రాత పరీక్ష ద్వారా ఎంపిక



ప్రభుత్వం జిల్లాలోని మూడు కేజీబీవీలను (యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్)ఎంపిక చేసింది. వీటి లో జేఈఈ, నీట్, లా సెట్ తదితర ప్రవేశ పరీక్షలకు గాను విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. రాత పరీక్షల ద్వారా విద్యార్థు లను ఎంపిక చేయడం జరుగుతుంది. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

**– ఇ. శోభారాణి కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని, నాగర్ కర్నూల్ జిల్లా.**

# ఘనంగా అక్షర స్కూల్ వార్షికోత్సవం

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు




నర్సాపూర్ , మార్చి 14 (జనం సాక్షి) : నర్సాపూర్ పట్టణంలోని అక్షర స్కూల్ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు, ఈ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు డిజె పాటల మధ్య నిర్వహించిన డ్యాన్సులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ తారా సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే వారి భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు. పాఠశాల డైరెక్టర్లు నల్లగండ్ల అశోక్ కుమార్, రామ్మోహన్, సందీప్ కుమార్ ,రమ్య ,స్రవంతి, ప్రిన్సిపాల్ సుమిత్ర, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 16న ప్రజావాణి రద్దు

గద్వాల నడిగడ్డ,మార్చి 14 (జనం సాక్షి); ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 16న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 18 వరకు ఐడిఓసి లో జనాభా గణనపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గురించి ప్రజలకు మళ్ళీ తెలియజేయడం జరుగుతుందని, ఈ విషయం గుర్తించి ప్రజలు అసౌకర్యానికి గురి కాకూడని ఆయన తెలిపారు.

# పరీక్ష రాసేది ఒక్కడే, పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసిన అధికారులు

## ఆ ఒక్కడి కోసం ఐదుగురు అధికారులు




నాగర్ కర్నూల్, మార్చి 14 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా ఒక్క విద్యార్థి కోసం ప్రత్యేక పరీక్షా కేంద్రం తీరా చూస్తే పరీక్ష రాసేందుకు రాని విద్యార్థి నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇంటర్ బ్రిడ్జ్ కోర్సు పరీక్ష రాస్తున్న కేవలం ఒక్క విద్యార్థి కమ్మరి వరుణ్ సందేశ్ కోసం ప్రత్యేక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసిన అధికారులు కానీ పరీక్ష రాసేందుకు విద్యార్థి హాజరు కాకపోవడంతో, ఖాళీగా కూర్చున్న ఐదుగురు సిబ్బంది.

# ప్రజా పాలనకు హాజరైన వైద్య సిబ్బంది



మాగనూర్ (జనం సాక్షి): ప్రజా పాలన, 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాగనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాగనూరు సర్పంచ్ దండు. జనార్ధనమ్మ, మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇం దులో భాగంగా డాక్టర్ అప్రోచ్ మాట్లాడుతూ పిఎస్సి పరిధిలోని అన్ని గ్రామాల నుండి ఆశా కార్యకర్తలు ఆరు రకాల వైద్య సేవలో అవసరం ఉన్న వారిని 1089 మందిని తరలించి తీసుకొచ్చారన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అప్రోచ్ బాషా ,ఎమ్మెల్యే హెచ్ పి రాణి సంతోషమ్మ, శృతి, సూపర్వైజర్స్ వెంకటేష్ గౌడ్, యాదమ్మ, ఏఎన్ఎం లక్ష్మీదేవి, సుధా, గిరిజ, శారద, వరలక్ష్మి, అలివేలమ్మ, రజిని, సుమిత్ర, సుజాత, లక్ష్మి, ఎన్సిడి ఫార్మసిస్ట్ మనవరాలి, లాప్టాగ్నీషియన్ శివాని, ఈ కార్యక్రమానికి ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు వచ్చారు డాక్టర్ రమ్యశ్రీ, గైనకాలజీ డాక్టర్ వాసు రెడ్డి, పీడియాట్రిక్స్ డాక్టర్ సునీల్ కుమార్, అత్తమాలజీ డాక్టర్ సంతోష్ రెడ్డి, ఆర్థోపెడిక్స్ డాక్టర్ శ్రీ తేజ, డెంటల్ డాక్టర్ రేవంత్ రాజ్, జనరల్ మెడిసిన్ హాస్పిటల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోతుల బారి నుండి రక్షణ కోసం కొత్త ఆలోచన చింపాంజి వేషం



కోహెడ మార్చి 14 (జనంసాక్షి): మండలం నారాయణపూర్ గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండటం తో ఒక ఆలోచన తట్టింది. శనివారం స్థానిక వార్డ్ మెంబర్ ఉడుతల మహేందర్ చింపాంజీ వేషం వేసి విన్నూత్నంగా కోతులను బెదిరించడంతో కోతులు భయం తో పరార్ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరి పుష్ప లత -అశోక్ ,ఉప సర్పంచ్ రాజి రెడ్డి , వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు





కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థులు ఇన్విజిలేటర్లు, ఇతర ఎవరూ కూడా పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్ తీసుకురాకుండా కట్టుదిట్టంగా తనిఖీలు చేయాలన్నారు. వేసవి కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు,ఫ్యాన్లు వెలుతురు ఉండేలా చూడాలని,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి,జిల్లా పరీక్షల సమన్వయకర్త శ్రీనివాసులు,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విద్యాశాఖ అధికారులు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 290, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 280, గవర్నమెంట్ హైస్కూల్లో 240, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో 195, శ్రీ చైతన్య హైస్కూల్‌లో 300, కృష్ణవేణి హైస్కూల్లో 237 మంది విద్యార్థులు హజరారయ్యారు. మొత్తం 1542 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటుకున్నట్లు మండల విద్యాధికారి ఖాజా అమీరుద్దీన్ తెలిపారు. విద్యార్థులు తమ తమ కేంద్రాలకు 30 నిమిషాలకు చేరుకోగా, అధికారులు నిబంధనల ప్రకారం వారిని లోపలికి అనుమతిం చారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అక్రమాలకు తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. మొదటి రోజు పరీక్ష విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అటు అధికారులు, ఇటు తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా జరిగేలా చూడాలి

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి14 (జనం సాక్షి) : జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్, బ్రిలియంట్ హైస్కూల్‌లోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల కు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటి లేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

మక్తల్, మార్చి 14 (జనంసాక్షి)
మక్తల్ పట్టణ కేంద్రంలో శనివారం పదో తరగతి వార్షిక పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజున ఎక్కడా ఎలాంటి

## పదవ తరగతి వార్షిక పరీక్షలు

**455 గురు విద్యార్థునుల్లో ఒకరు గైర్హాజరు**

న్యాల్ కల్, మార్చి14, (జనం సాక్షి) :
మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమైన విద్యార్థునులు తొలిరోజు పరీక్ష (తెలుగు) ప్రశాంతంగా కొనసాగింది.





ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ప్రశాంతంగా జరిగాయి. మండల విద్యాధికారి మారుతీ రాథోడ్, తహసిల్దార్ ప్రభులు, ఎస్సై సుజిత్ ల కట్టు దిట్టమైన పర్యవేక్షణలో కొనసాగాయి. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 455 గురు విద్యార్థునులకు గాను 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. న్యాల్ కల్ లో 166, హద్నూర్ లో 175 గురు విద్యార్థునులకు గాను ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు.

మెటల్ కుంటలో 144 గురు విద్యార్థునులు హాజరయ్యారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేక నిఘాధికారులు నరేష్, సాయిలతో పాటు పర్యవేక్షకులు చంద్రశేఖర్, గోవింద్, రాజ్ కుమార్, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, తదితర పర్యవేక్షణాధికారుల సమక్షంలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. ఒక్కో పరీక్షా కేంద్రంలో 20/25 గురు చొప్పున విద్యార్థునులు పరీక్షలు రాసేలా ఏర్పాటు చేశారు. సీబిఎస్ తరహాలో 3/4 రోజుల అనంతరం తిరిగి మరో పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేసినట్టు ఎంఈఓ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థునులు, నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్మాణాధికారులు, పోలీస్ భద్రత మధ్య విద్యార్థునులు రాసిన జవాబు పత్రాలను సమీపంలోని తపాలా కేంద్రాలకు తరలించారు.

## ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు

పెద్ద శంకరంపేట, మార్చి 14, (జనం సాక్షి)
పెద్ద శంకరంపేట్.. పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం పెద్ద శంకరంపేట తాసిల్దార్ ప్రభూ దాస్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి మండల విద్యాధికారి శేఖర్‌లు పరిశీలించారు. పెద్ద శంకరంపేట మండలంలో మొత్తం 426 మంది విద్యార్థులు కుగాను 420 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారని ఆరు మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి శేఖర్ తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 207 మంది విద్యార్థులకు వారు ఐదుగురు గైర్హాజరు అయ్యారని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 219మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ఒకరు గైర్హాజరైనట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన పదో తరగతి పరీక్షలు

**అదనపు కలెక్టర్ నాగేష్**

జనం సాక్షి మార్చి 14 నర్సాపూర్
మెదక్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. శనివారం నర్సాపూర్ లో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు పరీక్షా కేంద్రంలో ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా హాళ్లను సందర్శించి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లును అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రశాంతంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్ పరీక్షా కేంద్రాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదు

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**



శివ్వంపేట మార్చి 14 జనంసాక్షి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి నిధులు ఇవ్వడం లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఆమె పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శివంపేట మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మొదటగా మండల పరిధిలోని గూడూరు గ్రామంలో 11.50 లక్షలతో సిసి రోడ్లకు, మహిళ భవనానికి, అలాగే తిమ్మాపూర్ లో 13 లక్షలతో, బిజిలిపూర్ 8 లక్షలతో, ఎదుల్లాపూర్ 15 లక్షలతో అలాగే మగ్దుంపూర్ లో 8 లక్షలతో సీసీ రోడ్లు, 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిలో వివక్షత చూపుతూ అభివృద్ధికి నిధులు మంజూరు చేయకున్నా గాని కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఉపాధిహామీ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు న్నారా సంవత్సరాలు కావస్తున్న ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆమె విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, సర్పంచులు కల్లూరి హనుమంతరావు, బ్యాగరి నర్సయ్య, గుణంగారి రాజు, కుక్కల పెంటమ్మ, ప్రవీణ్ గౌడ్, అశోక్ రెడ్డి, ఉపసర్పంచులు వెంకటేష్ గౌడ్, యాదిరెడ్డి, శ్రావణి, నరేష్,నాయకులు యాదాగౌడ్, మద్రి మహేందర్ రెడ్డి, ఉషగోని శంకర్ గౌడ్, కల్లూరి వెంకటేష్, ఆలేరు నియోజకవర్గ నాయకులు గట్టు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# 17న వార్తాలాప్ మీడియా వర్కుషాపు



సంగారెడ్డి, మార్చ్ 14 (జనం సాక్షి) ఈ నెల 17న సంగారెడ్డిలో పీఐబీ వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుంది. సంగారెడ్డి జిల్లా విలేకరుల కోసం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ విభాగం 17న స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరవుతారు.

ఈ వర్క్‌షాపులో మహిళపై లింగ ఆధారిత హింస, స్త్రీ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధ వినియోగంపై అవవగాహన కల్పిస్తారు. ఈ అంశాలపై ప్రముఖ పాత్రికేయురాలు సజయ కాకర్ల, ఫ్యాక్ట్ చెక్ శిక్షణ నిపుణురాలు సత్య ప్రియ బీఎన్ జర్నలిస్టులకు దిశానిర్దేశం చేస్తారు. విలేకరులతో సమన్వయాన్ని బలోపేతం చేయడం, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, పత్రికా రంగంలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వారికి అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యం. సంగారెడ్డి జిల్లాకు చెందిన పాత్రికేయులందరినీ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పీఐబీ కోరుతోంది.

## సులబ్ కాంప్లెక్స్‌లో పగిలిన పైప్ లైన్‌కు మరమ్మతులు

**జనంసాక్షి కథనానికి కదిలిన కౌన్సిలర్**

చేర్యాల (జనంసాక్షి) మార్చి14 : సులబ్ కాంప్లెక్స్ పైప్ లైన్ పగిలి వెదజల్లు తున్న దుర్వాసన, పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు అనే అంశంపై ఈనెల 12న గురువారం జనంసాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి వెంటనే 12వ వార్డు కౌన్సిలర్ ఎండీ. షరీఫాబేగం ఖాజా స్పందించి పగిలిన పైపు లైన్ కు మరమ్మతులు చేపట్టి చుట్టుపక్కల పరిశు భ్రంగా చేసి మురికి నీరు పోయేటట్లు దుర్వాసన లేకుండా చర్యలు చేపట్టారు.



## రంజాన్ సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ..



రామచంద్రాపురం,మార్చి 14(జనం సాక్షి) పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీ మసీదులో శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం సోదరులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరుల కుటుంబాలకు దుస్తులు అందజేశారు. మసీదు సదర్ సమద్, ఖలీల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, దానం, సహకారం వంటి విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రతి ఏడాది పేదలకు సహాయం చేయడానికి తాము ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్ యాదవ్, మైనారిటీ నాయకులు ఘౌస్, అజీముద్దీన్, కుతుబుద్దీన్, జాకీర్, షకీల్, జావిద్, బాబా, శ్యామ్, జైపాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.



## మార్క్స్ ఆశయాలు చిరస్మరణీయం

సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సంగారెడ్డి టౌన్ మార్చి 14 (జనం సాక్షి) : ప్రపంచ గమనాన్ని మార్చిన మహోన్నత తత్త్వవేత్త,మేధావి, శ్రామిక వర్గ సిద్ధాంత కర్త కారల్ మార్క్స్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు కొనియాడారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి కేకే భవన్ లో నిర్వహించిన మార్క్స్ 143వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. 'దాస్ క్యాపిటల్', 'కమ్యూనిస్టు మేనిఫెస్టో' గ్రంథాలు కార్మిక వర్గానికి అసలైన ఆయుధాలని అన్నారు.ఆయన రాసిన సిద్ధాంతం నేటికీ శ్రమజీవులకు స్ఫూర్తిదా యకమని ఉద్ఘాటించారు. మార్క్స్ ఆశయ సాధనే లక్ష్యంగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిపియం నాయకులు మాణిక్, కృష్ణ, సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగీతంలో ఉచిత వైద్య శిబిరం

రాయికోడ్, మార్చి 14, (జనం సాక్షి)
మండల పరిధిలోని సింగీతం గ్రామంలో సర్పంచ్ శ్రీమతి కుస్నూర్ శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ బాచుపల్లి లోని మమత హాస్పిటల్ వైద్య బృందం గ్రామానికి వచ్చి ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ శిబిరంలో బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని సర్పంచ్ కుస్నూర్ శ్రావణి నిరంజన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కే . నిరంజన్, ఉప సర్పంచ్ పీజీ మహేష్, వార్డు సభ్యులు ప్రభాకర్, యాదమ్మ, మొగులయ్య, ప్రశాంత్,నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

నాగర్ కర్నూల్, మార్చి 14 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలోని ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు ద్వితీయ, నాల్గవ మరియు ఆరవ సెమిస్టర్ తరగతులు ఈ నెల15వ తేదీ ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయని కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఎం. అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకపై ప్రతి ఆదివారం మరియు రెండవ శనివారం రోజుల్లో తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. మరింత సమాచారం కోసం అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులు నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

– జిల్లా విద్యాధికారి విజయ

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 14 (జనం సాక్షి ):
మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన ఫస్ట్ లాంగ్వేజ్( తెలుగు) పదో తరగతి పరీక్ష..... జిల్లా విద్యాశాఖ అధికారి విజయ అన్నారు. శనివారం హవేలీ ఘన్పూర్ మండలం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలపై జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెగ్యులర్ 11,239 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 11,220 మంది విద్యార్థులు మాత్రమే హాజరు అయ్యారని 19 మంది విద్యార్థులు గై హాజరు. అయ్యారని తెలిపారు.99.83% గా నమోదు అయిందన్నారు. అలాగే గతంలో పదవ తరగతిలో సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు 14 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 09 మంది మాత్రమే హాజరయ్యారని 05 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.64.28 % గా నమోదయింధని అన్నారు. జిల్లాలో 03 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. విద్యార్థులు ఒక పరీక్షకు మరొక పరీక్షకు మధ్య ఉన్నటువంటి రోజులలో పాఠశాలకు విధిగా హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సలహాలు పర్యవేక్షణలో ఉత్తమ మార్కుల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ తెలిపారు.





# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)
సిద్దిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నంగునూర్ మండలం రాజగోపాల్ పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్ష నిర్వహణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎస్ఎస్ సి-2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను ఆదేశించారు. పరీక్ష గదులలో ఎలాంటి పుస్తకాలు, చార్ట్ లు, ఉండకూడదని ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆర్డిఓ తనిఖీ

మెదక్, మార్చి 14 (జనం సాక్షి):
పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు శనివారం ఆర్డీఓ , రమాదేవి ఎస్ఎస్పి మహేందర్ పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ న్యూ హై స్కూల్, సెయింట్ డాన్ బాస్కో స్కూల్ లను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , హెల్త్ క్యాంప్ సిబ్బంది, పోలీస్ సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి పదవ తరగతి పరీక్ష రాసిన కుమారుడు

తూప్రాన్ మార్చ్ 14 (జనం సాక్షి): రోడ్డు ప్రమాదంలో తండ్రి మరణించడంతో పుట్టెడు దుఃఖంతో పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థి సంఘటన ఇదిమెదక్ జిల్లా శివంపేట మండలం ఉసిరిక పల్లి గ్రామ శివారులో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో శివంపేటమండలం పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగ రాజు (45) అనే వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడు. నేడు తండ్రి అంత్య క్రియలు జరగాల్సి ఉండగా మృతుని కొడుకు తీరని దుఃఖంలో ఏడ్చుకుంటూ కుమ్మరి ధనుష్ (16) తూప్రాన్ లోని బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి పదవ తరగతి పరీక్షలకు హాజరు కావడంతో అందరిని కలచి వేసింది. తన తండ్రి ఎంతో కష్టపడి తమని చదివిస్తున్నాడని అందుకు తన తండ్రి కష్టం వృధా కాకూడదని ఏడ్చుకుంటూ పరీక్షలకు హాజరైన పదవ తరగతి పరీక్ష రాశాడు.

## వృద్ధాప్యంలో కన్నతండ్రిని వేధిస్తున్న కొడుకులు

**కేసు నమోదు చేసిన చిన్నకోడూరు పోలీసులు**



సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)
ఆస్తి రాసిచ్చిన తర్వాత కన్నతండ్రిని, తల్లిని పట్టించుకోకుండా, కనీసం తిండి పెట్టకుండా వేధిస్తున్న ఇద్దరు కొడుకులపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి
గంగాపూర్ గ్రామానికి చెందిన కొండి నారాయణరెడ్డి (94) కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. పెద్ద కుమారుడు రాజిరెడ్డి సిద్దిపేటలో వ్యాపారం చేస్తుండగా, చిన్న కుమారుడు పరమేశ్వర్ రెడ్డి గంగాపూర్‌లోనే వ్యవసాయం చేస్తున్నాడు. నారాయణరెడ్డి తనకున్న 7 ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా (చెరి 3½ ఎకరాలు) రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. వయస్సు పైబడటంతో తమను చూసుకుంటారని ఆస్తిని అప్పగించగా, కొడుకులు మాట మార్చారు. తమను ఒక పాత ఇంట్లో ఉంచి, కనీస సౌకర్యాలు కల్పించకుండా, సరిగ్గా తిండి కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురుతిరిగి ప్రశ్నిస్తే బూతు మాటలతో తిడుతూ, చంపుతామని బెదిరిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.విషయం తెలుసు కున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్సై చంద్రమోహన్ మానవత్వంతో స్పందించారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నందున, అధికారులే నేరుగా నారాయణరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన ఫిర్యాదును స్వీకరించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులను వేధించడం చట్టరీత్యా నేరమని, బాధ్యులైన ఇద్దరు కొడుకులపై కేసు నమోదు చేయడం జరిగిందని , చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీను ఈ సందర్భంగా తెలిపారు.

# మృతుడు రాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆందోళన

శివ్వంపేట మార్చి 14 జనంసాక్షి :శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన నీరుడి రాములు గత 25 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడని విధుల నిర్వహణలో భాగంగా శుక్రవారం విద్యుత్ విధి దీపాలు బిగిస్తున్న క్రమంలో కరెంట్ షాట్ కు గురై మృతి చెందారని,రాములు మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గేషియో చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాములు మృతదేహానికి గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 51 ప్రకారం పంచాయతీ కార్మికులు మల్టీపర్పస్ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారుల ఒత్తిడిలు తేవడంతో గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికుల మరణాలు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు. జీవో నెంబర్ 51 ను రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులపై సర్పంచులు,అధికారుల వేధింపులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నీరుడు రాములు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని, ఆయన కుటుంబసభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో గోమారం ప్రధాన రహదారిపై లక్ష్మారెడ్డి విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆసిఫ్,మండల యూనియన్ కార్యదర్శి శంకర్, బాలకృష్ణ, అశోక్, వెంకటేష్, ఆంజనేయులు, పద్మ, చంద్రయ్య, నవీన్, ఈరన్ నర్సిములు, రెడ్డిపల్లి దుర్గమ్మ తదితరులు ఉన్నారు.

# పటేల్ గూడ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జిఎంఆర్



అమీన్పూర్, మార్చి 14(జనం సాక్షి)
బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లా కృపతో ప్రపంచంలో శాంతి నెలకొని.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఇక్బాల్, శ్రీకాంత్, యునుస్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్



నార్సింగి, మార్చ్ 14 జనం సాక్షి
శనివారం నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బీమరి సృజన, సిబ్బందితో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీ.ఐ మాట్లాడుతూ అల్వెల్లి గ్రామం మేడ్చల్ మండలానికి చెందిన దండ శ్యాంసుందర్ తన కుటుంబ సభ్యులతో కలిసి నార్సింగి పట్టణ కేంద్రంలోని తన భార్య తరపు బంధువుల ఇంటికి పెళ్లి కోసం వచ్చాడు. అయితే శ్యాంసుందర్ బంధువులు అయిన నాగరాణి, పక్కింట్లో నివాసం ఉండే తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి కి పాత కక్షలు ఉన్నాయి. తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి తన ఇంటి గోడకు ఉన్న జీ.ఐ వైర్ కు ప్రమాదమని, షాక్ వల్ల ప్రాణం పోతుందని తెలిసి కూడా విద్యుత్ కనెక్షన్ ఇచ్చి పెట్టాడు. ఈ క్రమంలో ఈ నెల ఆదివారం 8న ఉ 10:30 ప్రాంతంలో శ్యాంసుందర్ రెడ్డి అదే వైర్ పై బట్టలు ఆరబెట్టే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. భూపాల్ రెడ్డికి తమకు పాత కక్షలు ఉన్న నేపథ్యంలో మమ్మల్ని చంపాలన్న లక్ష్యం తోనే కావాలనే వైర్ కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చాడని, అతని పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య భార్గవి, ఇంటి యజమాని నాగరాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని తెలిపారు. ఘటన జరిగినప్పటి నుంచి పరారీలో ఉన్న తమ్మారెడ్డి భూపాల్ రెడ్డి ని శనివారం అరెస్ట్ చేసి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడని, భూపాలరెడ్డి పై సెక్షన్ 103 (1) ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సీ.ఐ వెంకట రాజు గౌడ్ తెలిపారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

## గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి

కొల్చారం, మార్చి 14, (జనం సాక్షి): కొల్చారం మండలంలోనిచిన్న ఘనపూర్ గ్రామ అభివృద్ధి కోసం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజ రెడ్డిని తన నివాసంలో కలిసి పలు అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనుల కొరకు మురికి కాలువలు, సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు అభివృద్ధి పనులను అడగడం జరిగిందన్నారు. ఆవుల రాజు రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ అంకమ్మ నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుబోయిన అశోక్ , మాజీ సర్పంచ్ వడ్ల లక్ష్మీపతి ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంద నాగయ్య, నాయకోటి రమేష్ ,దార ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తాత మరణం ఎంతో బాధతో పరీక్షకు హాజరైన అరవింద్



నారాయణపేట మార్చి14 (జనం సాక్షి):
మండలంలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన అరవింద్ పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. శనివారం ప్రారంభం అవుతున్న పరీక్షలకు సిద్ధం అయ్యాడు. ఈ క్రమంలో ఇంట్లో అనారోగ్యంతో బాధపడుతున్న తాత భీంశప్ప (70) తెల్లవారుజామున 5.30 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. ఎంతో బాధతో పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రంలో తెలుగు పరీక్షకు హాజరై బాధతో పరీక్షను పూర్తి చేసి మధ్యాహ్నం అంతక్రియలకు వెళ్లాడు. మృతుడు భీంశప్ప గతంలో ఆ గ్రామ కావాలి కారుగా పనిచేశారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగాల 14 మార్చ్ (జనం సాక్షి)
లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అప్పాయిపల్లి గ్రామానికి చెందిన మూడవ తులసిరామ్ తన ట్రాక్టర్ టూ 31 ఖీ 9450 తో గ్రామ శివారులో ఉన్న వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడని నమ్మకమైన సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి ట్రాక్టర్‌ను పట్టివేసి అతని పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు.



# బిజెపి బూత్ స్థాయిలో సంస్థాగత సమావేశం

అయిజ జనం సాక్షి : జోగులాంబ గద్వాల జిల్లాఅయిజ మండలం సిందనూరు గ్రామంలో భూత్ కమిటీ సమావేశంలో బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడారు. బూత్ స్థాయి సంస్థాగత విషయాలపై చర్చించారు. ప్రతి బూతు అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు మిగతా సభ్యులు ప్రతి గడపగడపకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అందించే సంక్షేమ పథకాల గురించి గ్రామంలో ప్రజలకు మరియు యువకులకు వివరిస్తూ శనివారశీ గ్రామాలలో సిసి రోడ్లు ప్రతినెల సన్న బియ్యం ఉచిత పంపిణీ పి యం కిసాన్ అంగన్వాడీ సెంటర్లలో పౌష్టికాహారం గర్భిణీలకు చిన్నారులకు అదేవిధంగా దేశభద్రత రక్షణ విద్య వైద్య అన్ని రంగాలలో ప్రపంచంలోనే ఈరోజు మన దేశం దినదినాభివృద్ధి జరుగుతున్నది. అందుకు కృషి సేవ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీ కాబట్టి ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలని అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం.



రాష్ట్ర కాంగ్రెస్ హామీలు తప్ప అమలు చేయకుండా ఏ ఒక్క హామీని కూడా పూర్తి చేయకుండా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఈరోజు దేశంలో పల్లెల్లో ప్రతి పథకం కేంద్ర బిజెపి ప్రభుత్వం అందిస్తున్నది అనిఅన్నారు. మండల ప్రధాన కార్యదర్శి వెంకటాపురం మహేష్ బూత్, అధ్యక్షులు కుమ్మరి గోపాల్, తెలుగు నరసింహులు, రవికుమార్ వీరేంద్ర, పరుశురాం,గిరి,పవన్, ప్రవీణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి...

**- కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్...**

రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల సందర్శన....

కల్వకుర్తిరూరల్,మార్చ్ 14,(జనంసాక్షి):-కుల మతాలకతీతంగా ప్రతిఒక్కరు ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కోరారు.రంజాన్ పండుగ రోజున ముస్లీం సోదరులకు నమాజ్ చేసుకోవడానికి ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల కోసం శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని రెండు ఈద్గాలను మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు మస్జిద్ కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,నాయకులు మక్బూల్,గణేష్,సోఫీ,చిత్తారి శ్రీనివాసులు,పాండుయాదవ్,గౌస్,మన్సూర్,ఖయ్యూం, మాసం,తదితరులు పాల్గొన్నారు.



# రేణుకదేవి జ్ఞాపకర్థం దేవాలయ నిర్మాణం చేసిన జయమాల రెడ్డి

రాజాపూర్ , మార్చి 14(జనంసాక్షి) : మండల పరిధిలోని కొర్రతండాలో బీఆర్ఎస్ పార్టీ యువనేత చించొడ్ అభిమన్యు రెడ్డి తన నానమ్మ చించోడ్ రేణుకదేవి జ్ఞాపకర్థం నిర్మించిన ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ రాంజీ బావుజీ, ధ్వజ స్థంభం ప్రతిష్టాపన ఆలయ ప్రారంభోత్సవ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అభిమన్యు రెడ్డి పాల్గొని, దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ నిర్మాణదాత జయమాలగిరిధర్ రెడ్డి కి కొర్రతండా సర్పంచ్ హాథీరామ్, తాండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్, పలుగ్రామల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు,తండా వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్, మోడీ దిష్టిబొమ్మల దహనం

**రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు - ప్రతిగా ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం చేసిన జగ్గారెడ్డి**

సంగారెడ్డి టౌన్ మార్చి 14 (జనం సాక్షి) .రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనానికి నిరసనగా శనివారం సంగారెడ్డి లో ప్రధాని మోడీ దిష్టి బొమ్మ ను దహనం చేసిన టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
దేశం లో ప్రజలకు గ్యాస్ దొరుకుతలేదని రాహుల్ గాంధీ పార్లమెంట్ బయట నిరసన వ్యక్తం చేసిండు ప్రజల కు గ్యాస్ దొరుకుతలేదని రాహుల్ గాంధీ ప్రజల కోసం ధర్నా చేస్తే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు.. రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ తగులబెట్టారు రష్యా నుండి ఆయిల్, గ్యాస్ దిగుమతి చేసుకోవడం లో మోడీ ఫెయిల్ అయ్యిండు అమెరికా ఒత్తిడి కి తలొగ్గి మోడీ రష్యా నుండి దిగుమతులు చేసుకోలేదుఇప్పుడు ఇరాన్ యుద్ధం వల్ల దేశం లో గ్యాస్ కొరత ఏర్పడింది
రష్యా నుండి దిగుమతి చేసుకుని ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు ప్రజలకు గ్యాస్ ఇవ్వడం లో మోడీ ఫెయిల్ అయ్యిండు, దేశం లో గ్యాస్ దొరుకుతలేదు. హోటళ్ళు కూడా మూత పడుతున్నాయి. అందుకే పార్లమెంట్ బయట రాహుల్ గాంధీ నిరసన చేపట్టారు ప్రజా సమస్యల మీద నిరసన చేపడితే బీజేపీ వాళ్లు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ తగులబెడుతున్నారు. బీజేపీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ తగులబెట్టినందుకు నిరసనగా ప్రధాని మోడీ దిష్టి బొమ్మను



తగులబెట్టిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ ను తగలబెట్టడం పై టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ గ్యాస్ కొరత పై నిరసన వ్యక్తం చేస్తే రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను తగలబెట్టడం ఏమిటనీ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఖరి కి నిరసనగా శనివారం సంగారెడ్డి పట్టణం లోని కొత్త బస్టాండ్ వద్ద ప్రధాని మోడీ దిష్టి బొమ్మను జగ్గారెడ్డి దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, పోలీసులకు తోపులాట జరిగింది. ఎట్టకేలకు మోడీ దిష్టి బొమ్మ ను కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియా తో మాట్లాడుతూ దేశం లో గ్యాస్ కొరత తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హోటళ్ళు, రెస్టారెంట్ లు మూత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయమై రాహుల్ గాంధీ పార్లమెంట్ బయట నిరసన వ్యక్తం చేశారన్నారు. తక్షణమే దేశం లో గ్యాస్ కొరత తీర్చి దేశ ప్రజల ఇబ్బందులు తొలగించాలని రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వా నికి సూచన చేశారన్నారు. రాహుల్ గాంధీ సూచనలను పట్టిచ్చు కోకుండా, రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ ను బీజేపీ నేతలు దగ్ధం చేస్తున్నారని ఆయన తప్పు పట్టారు. దేశ ప్రజల కోసం నిరసన వ్యక్తం చేయడం కూడా తప్పేనా అని జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**నర్సాపూర్ (జనంసాక్షి) :** నర్సాపూర్ పట్టణ కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయని నర్సాపూర్ మండల విద్యాధికారి తారాసింగ్ తెలిపారు. నర్సాపూర్ పట్టణ కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా మండలవ్యాప్తంగా 1091 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా మొదటిరోజు 1087 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. మిగతా 4 విద్యార్థులు గైర్హాజరయినట్లు ఎంఈవో తెలిపారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని..



**పాపన్నపేట, మార్చి14 (జనంసాక్షి) :** ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీ కొన్న ఘటనలో గాయాలపాలై ఓ యువకుడు మృతి చెందిన విషాద సంఘటన మండల పరిధి లోని పాపన్నపేట గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. యూసుఫ్ పేట గ్రామానికి చెందిన తుడం నాని (22) అదే గ్రామానికి చెందిన అర్కెల చిన్నతో కలిసి బైక్ పై ఆర్కేల గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా పాపన్నపేట గ్రామ శివారులోకి రాగానే ఎదురెదురుగా మరో బైక్ ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న నానికి తల కి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.


# పల్లెల్లో ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది



**రాజాపూర్, మార్చి 14 (జనంసాక్షి) :** మండల పరిధిలోని పలుగ్రామాల సర్పంచులు దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రంగారెడ్డిగూడ గ్రామ పంచాయతీలో శనివారం ఫాగింగ్ చేసారు.

# అప్పు చెల్లించలేదని ఇంటికి తాళం

**బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై రజిత**



**రేవల్లి, మార్చి 15 (జనంసాక్షి) :** తీసుకున్న అప్పు సమయానికి చెల్లించలేదని ఇంటికి తాళం వేసిన ఘటన ప్రైవేట్ మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రజిత తెలిపిన వివరాల ప్రకారం రేవల్లి గ్రామానికి చెందిన నూకం భాస్కర్ అదే గ్రామానికి చెందిన నూకం శివలీల దగ్గర సంవత్సరం క్రితం 2,00,000/- రూపాయలు అప్పుగా తీసుకన్నాడు, కానీ తిరిగి ఇవ్వలేకపోయాడు, కొంత సమయం కావాలని కోరినా వినకుండా శివలీల వెళ్లి, భాస్కర్ ఇంటికి తాళం వేసి వారిని ఇంట్లోకి వెళ్లకుండా ఇబ్బంది పెట్టి, భూతులు తిట్టడంతో బాధితుడు నూకం భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రేవల్లి మండల ఎస్సై తెలిపారు.

# పోచమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్



**వెల్దండ మార్చి 14 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం అవురుపల్లి , నల్లవారిపల్లి శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి జాతరకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వరరావు, అవురుపల్లి సర్పంచ్ పోచయ్య, మాడ్గుల్ మాజీ సర్పంచ్ అంబాల జంగయ్య, మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి, డాక్టర్ అఖిల్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, యాదయ్య, పాలకూర రాజు గౌడ్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాజా వర్ధన్ రెడ్డి, తిరుపతయ్య, వెంకటయ్య, మాజీ ఎంపిటిసి లాలయ్య గౌడ్, అంజలాపూర్ సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్, నాయకులు విజయభాస్కరరావు, వంశీ, తరుణ్, అశోక్, చెన్నకేశవనాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మరొకరికి తీవ్ర గాయాలు**



**కృష్ణ, మార్చి 14 (జనంసాక్షి) :** మండలం గుడేబల్లూర్ శివారులోని టైరోడ్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్సై నవిద్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా ఇప్రామ్ దొడ్డి నుండి బైక్ మీద కారంపొడి వ్యాపారులకు అమ్మడానికి బైక్‌పైన ఇద్దరు వ్యక్తులు వచ్చారు. రాయచూర్‌కు వెళు తుండగా గుడెబల్లూర్ టై రోడ్ పెట్రోల్ బంక్ దగ్గర నిలిచిన లారీకి వెనుక నుండి ఢీకొట్టారు. ఈ ఘటనలో ఖాజా హుస్సేన్ (54) అక్కడికక్కడే మృతిచెందగా.. వెనుక ఉన్న మరో వ్యక్తి రామయ్య తీవ్ర గాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని అంబులెన్స్‌లో రాయచూర్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఖాజా హుస్సేన్ భార్య నూర్జహాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

# బీజేపీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపుర సుందరి**



**ఉర్కొండ, మార్చి 14 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం బొమ్మరాజుపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బక్క మన్నెం తండ్రి కీర్తిశేషులు వెంకటయ్య దశదిన కర్మ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలత్రిపుర సుందరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్, తాడేం చిన్న, తిరుపతి రెడ్డి, రాజునారం రెడ్డి, బుడుమ జంగయ్య మబ్బు శ్రీకాంత్. కొప్పు నరసింహ బక్క వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి-దీక్షల నిశ్చితార్థ వేడుక

**హాజరైన కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్-రజిత దంపతుల కుమారుడు హరిహరన్ సాయి-దీక్షల నిశ్చితార్థ వేడుక శనివారం రాత్రి ఘనంగా జరిగింది. హైదరాబాద్ వట్టి నాగులపల్లిలోని హైవన్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ వేడుకకు ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్, కొప్పుల ఈశ్వర్,సబితా ఇంద్రారెడ్డి, వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద,మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, కోటిరెడ్డి తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి కాబోయే వధూవరులు హరిహరన్ సాయి-దీక్షలకు తమ ఆశీస్సులు అందజేశారు. ఎమ్మెల్యే కమలాకర్-రజిత దంపతులు, వారి కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు, ఆయన కుమారుడు నిఖిల్ చంద్రలు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

